క్లుప్తంగా

రాష్ట్ర స్థాయి పోటీలకు సుందరయ్యనగర్ విద్యార్థులు



వరంగల్: ఈనెల 15, 16వ తేదీల్లో హనుమకొండలో జరగనున్న రాష్ట్ర స్థాయి సీనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఐదుగురు బాలికలు నిహారిక, ఉమామహేశ్వరి, తరుణి, ఊహాశ్రీ, సౌజన్య, మెదక్ జిల్లా తూప్రాన్‌లో జరగనున్న సీనియర్ బాలుర రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు వంశీ, రోణిక్ ఎంపికైనట్లు ఏనుమాముల సుందరయ్యనగర్ ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం ఎడ్ల మంజుల, పీఈటీ పూజారి అశోక్‌బాబు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ఎస్ఎంసీ చైర్మన్ కే.సుదర్శన్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఉత్తమ ఆశ వర్కర్‌కు సన్మానం



హన్మకొండ: కేంద్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ ఆశ కార్యకర్త అవార్డు అందుకున్న హనుమకొండ వడ్డెపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రం ఆశ కార్యకర్త తాళ్లపల్లి సుశీలను జై భీమ్ యూత్ సభ్యులు సన్మానించారు. ఎన్జీవోస్ కాలనీలోని జైభీమ్ యూత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆమెను జిల్లా కన్వీనర్ తాళ్లపల్లి విజయ్, సభ్యులు అభినందించారు. ఇల్లందుల భాస్కర్, యోబు, ప్రభాకర్, వీరస్వామి, పీటర్, పవన్, మానస, సుహాసిని, నిరీక్షణ, రత్నమాల, జ్యోతి, మేరీ పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో సంతాన నాగలింగేశ్వరుడు



కాజీపేట: మాస శివరాత్రి వేడుకలను పురస్కరించుకుని కాజీపేట స్వయంభు శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలోని సంతాన నాగలింగేశ్వర స్వామికి శుక్రవారం ప్రత్యేక అలంకరణ పూజలు జరిపించారు. కాశీ నుంచి తెచ్చిన జలాలతో అయినవోలు సాయికృష్ణ శర్మ పర్యవేక్షణలో అర్చకులు అభిషేకం నిర్వహించారు. మాస శివరాత్రి ఉపవాస దీక్షలను భక్తులు విరమించారు.

నేటి బైక్ ర్యాలీని జయప్రదం చేయండి

నయీంనగర్: శనివారం ఉదయం 8గంటలకు ఉర్సు రంగలీల మైదానం నుంచి నిర్వహించనున్న స్వయం గౌరవ సధర్మ బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తరాల సందీప్ పిలుపునిచ్చారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యక్రమంలో కన్వీనర్ పాల రవికుమార్, సురేందర్, వీ.కిషన్, జీ.కిషన్, సుప్రవీణ్, పసునూరి సుమన్, బంద సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత ఉపాధ్యాయుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



విద్యారణ్యపురి: ఇటీవల హనుమకొండ జిల్లాలోని కోగిల్వాయి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు గుండెపోటు మరణించారు. కాగా, హనుమకొండలోని తారా గార్డెన్‌లో శుక్రవారం జరిగిన పీఆర్‌టీయూ సభలో వెంకటేశ్వర్లు కుటుంబానికి పీఆర్‌టీయూ (టీఎస్) రాష్ట్ర సంక్షేమ నిధి నుంచి రూ.1 చెక్కును పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్ రెడ్డి అందించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మండల తిరుపతిరెడ్డి, ఫలిత శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత శ్లోక పఠన పోటీలు



వరంగల్: ములుగు రోడ్డు సమీపంలోని సద్గురుధామంలో ఉచిత భగవద్గీత శ్లోక పఠన పోటీలను 15వ తేదీన నిర్వహించనున్నట్లు శివానందగురు కల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపిచంద్ తెలిపారు. ఈమేరకు గురుధామంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పోటీలో పాల్గొనేవారు ఏడవ అధ్యాయంలోని మూడు గీత శ్లోకాలను ఎలాంటి ఉచ్చారణ దోషాలు లేకుండా స్పష్టంగా పలికి తాత్పర్యం చెప్పిన వారికి బహుమతులు ప్రదానం చేయనున్నట్లు వివరించారు. పోటీల్లో పాల్గొనే వారు 98484 23133 నంబర్‌లో సంప్రదించాలని కోరారు. సమావేశంలో ట్రస్టు సభ్యులు రేపాల రామచందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కేయూ ఫార్మసీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



ప్రశాంత్‌నగర్‌లోని తేజస్వీ పాఠశాలలో..



సంబరాల్లో పింగిళి కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు



వైభవంగా బతుకమ్మ సంబురాలు

బతుకమ్మ సంబురాలను ముందస్తుగా నగర వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థినులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు ఆటపాటలతో సందడి చేశారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి వాటిని ఒకచోట పెట్టి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడారు.

- సాక్షి నెట్‌వర్క్



హనుమకొండలోని కేడీసీలో..



ఎల్బీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



హనుమకొండ భవానీనగర్‌లోని సన్‌షైన్ స్కూల్‌లో..



హసన్‌పర్తి: సెయింట్ మేరీస్ పాఠశాలలో..



శ్రీనగర్ కాలనీలోని వాగ్దేవి స్కూల్‌లో..



బాలసముద్రంలోని ప్రైన్ జూనియర్ కళాశాలలో..



ఎన్జీవోస్ కాలనీ -2లోని ఎలైట్ స్కూల్‌లో..



హనుమకొండ రెడ్డికాలనీలోని ఏకశిల స్కూల్‌లో..



కరీమాబాద్: తాళ్ల పద్మావతి ఫార్మసీ కళాశాలలో..



కాజీపేట: ఎస్‌వీఎన్ ఉన్నత పాఠశాలలో..



కాజీపేట బాపూజీనగర్‌లోని ఆపిల్ ప్లే స్కూల్‌లో..



గిర్మాజీపేట సరస్వతి విద్యానికేతన్‌లో..



వరంగల్ శివనగర్‌లోని ఏకశిల డిజీ స్కూల్‌లో..



గ్రీన్‌వుడ్ స్కూల్‌లో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి, మహిళలు



నయీంనగర్‌లోని తేజస్వీ పాఠశాలలో..

దసరా వేడుకలకు ముస్తాబు

● నేటి నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు



ముస్తాబవుతున్న మండపం

కాజీపేట: దసరా ఉత్సవాలకు కాజీపేట పట్టణం ముస్తాబవుతోంది. శనివారం నుంచి తొమ్మిది రోజులపాటు జరగనున్న శరన్నవ రాత్రి ఉత్సవాలకు పట్టణంలోని పలు దేవాలయాలు శోభాయమానంగా రూపుదిద్దుకున్నాయి. రోజుకో అవతారంలో భక్తులకు దర్శనమిచ్చే దుర్గమ్మ.. చివరి మూడు రోజులు ప్రత్యేకంగా భక్తులకు కనువిందు చేయనుంది. దసరా నేపథ్యంలో ఇప్పటికే పలు దేవాలయాల్లో ఏర్పాట్లు చేస్తున్నారు. భ్రమరాంబిక మల్లికార్జునస్వామి, శ్వేతార్క మూల గణపతి, పంచముఖ ఆంజనేయస్వామి, ఆంధ్రా బ్యాంక్ గల్లీల్లో మండపాలు నిర్మించారు. రంగురంగుల విద్యుత్ దీపాలంకరణ చేశారు. అలాగే, రావణవధకు ఏర్పాట్లు చేస్తున్నారు.

పోలీసుల ప్రత్యేక దృష్టి

దేవి నవరాత్రోత్సవాలు పట్టణంలో ఘనంగా జరగనున్న నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఎక్కడెక్కడ దేవి విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారో సమాచారాన్ని సేకరిస్తున్నారు. విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి ఊరేగింపు వరకు ముందస్తు అనుమతులు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. విగ్రహాలు ఇప్పటికే ధూల్‌పేట నుంచి కాజీపేటకు చేరుకున్నాయి.

15నుంచి పద్మాక్షి శరన్నవరాత్రి ఉత్సవాలు



పద్మాక్షి దేవి

హన్మకొండ అర్బన్: నగరంలోని హనుమద్గిరి పద్మాక్షి దేవాలయంలో పద్మాక్షి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 15నుంచి పద్మాక్షి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నట్లు అర్చకులు నాగిళ్ల శంకర్ శర్మ, ధర్మకర్త కొండూరి పశుపతినాథ్, ప్రచార కార్యదర్శి కసుకుంట్ల రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 15నుంచి 25వ తేదీ వరకు శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 15న శరన్నవరాత్రి ఉత్సవాల ప్రారంభం, 23న శాంతి కల్యాణం, 24న రథోత్సవం, 25న శాంతి కల్యాణం, పద్మాక్షి గుండంలో తెప్పోత్సవం ఉంటుందన్నారు.

బతుకమ్మ పండుగకు ఏర్పాట్లు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న వీహెచ్‌పీ నాయకులు

కరీమాబాద్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు కోరారు. ఈమేరకు వరంగల్ ఆర్డీఓ వాసుచంద్రకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీ వరంగల్ మహానగర అధ్యక్షుడు కేశిరెడ్డి జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి పండుగగా పిలవబడే బతుకమ్మ వేడుకల నిర్వహణకు ఎన్నికల కోడ్ పేరుతో అధికారులు ఏర్పాట్లు చేయకపోవడం శోచనీయమన్నారు. మహిళలు బతుకమ్మ ఆట ఆడేచోట పరిసరాలను శుభ్రం చేసి లైట్లు ఏర్పాటు చేయడమే కాకుండా దసరా వేడుకలు నిర్వహించే ప్రాంతాల్లో రావణవధకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీరాం ఉదయ్‌కుమార్, బొమ్మ నాగరాజు, ఎడెల్లి సందీప్‌రెడ్డి, గన్ను రామానుజం పాల్గొన్నారు.

ఉత్సవాలకు సదుపాయాలు కల్పించాలి



వినతి పత్రం అందజేస్తున్న కమిటీ సభ్యులు

కాశిబుగ్గ: వరంగల్ కాశిబుగ్గ దసరా ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు చేయాలని కాశిబుగ్గ దసరా ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. ఈమేరకు వరంగల్ మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు దూపం సంపత్ మాట్లాడుతూ కాశిబుగ్గలో బతుకమ్మ, రావణ వధ, దసరా ఉత్సవాలకు సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కమిటీ కన్వీనర్ బయ్య స్వామి, ప్రధాన కార్యదర్శి పరమేశ్వర్, మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్, బాంబుల కుమార్, మనోహర్, గుత్తికొండ నవీన్, మార్టిన్ లూథర్, సిద్దోజు శ్రీనివాస్, కోట సతీష్, నాగరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆయుర్వేద ఆస్పత్రిలో ఎముకల పటుత్వ శిబిరం



వైద్య శిబిరంలో వైద్యులు, సిబ్బంది, ప్రజలు

కాశిబుగ్గ: వరంగల్ ప్రభుత్వ ఆయుర్వేద బోధన వైద్యశాలలో ఉచిత ఎముకల పటుత్వ నిర్ధారణ శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగన్మోనాచారి మాట్లాడుతూ ఎముకల పటుత్వానికి పోషకాహారం తీసుకోవాలని, రోజూ వ్యాయామం చేయాలని సూచించారు. 111 మందికి ఉచితంగా పరీక్షలు చేసినట్లు నిర్వాహకులు జండు ఏరియా సేల్స్ ఎగ్జిక్యూటివ్ మోదె నాగేందర్ తెలిపారు. శిబిరంలో ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్, ప్రొఫెసర్ దుర్గాబాయి, వైద్యులు మైదం రాజు, బాల్నె విజయ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అరూరి రమేష్ గెలుపు కోసం ప్రచారం



ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు

హసన్‌పర్తి: వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అరూరి రమేష్ గెలుపు కోరుతూ హసన్‌పర్తి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్, జంగా కుమార్, చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, అటికం రవీందర్, పిట్టల కుమారస్వామి మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు, మదన్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బండ మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

మడికొండ: 46వ డివిజన్ మడికొండలోని బండ మైసమ్మ ఆలయంలో 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సరోజన, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం, అరూరి రమేష్‌ను మరోసారి గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం చేశారు. డివిజన్ అధ్యక్షుడు వినోద్, ఉపేందర్, వీరేష్, రాజ్‌కుమార్, కుమార్‌రాజా, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ప్రతినెలా వైద్య సేవలు



మందులు అందజేస్తున్న శ్రీనివాస్‌రావు

హసన్‌పర్తి: ప్రతినెలా వైద్య సేవలు అందిస్తామని రెడ్‌క్రాస్ పాలకవర్గ సభ్యుడు పొట్లపల్లి శ్రీనివాస్‌రావు అన్నారు. పలివేల్పుల క్రాస్‌రోడ్డులోని లార్డ్ అనాథ వృద్ధాశ్రమంలో ఉచిత సంచార వాహన వైద్య సేవల ఆరోగ్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెలా వృద్ధులకు షుగర్, బీపీతో పాటు ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తామని తెలిపారు. వృద్ధాశ్రమ నిర్వాహకుడు నరేష్, డాక్టర్ కిషన్‌రావు, డాక్టర్ మదన్‌మోహన్‌రావు, సిబ్బంది శివకుమార్, గంగాధర్, పవన్, కల్పన, నర్సింహచారి, పోశాలు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

ఆర్ట్స్ కళాశాల వార్షిక నివేదిక విడుదల

కేయూ క్యాంపస్: హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 2022 –2023వ విద్యా సంవత్సరానికి కళాశాల పౌర సంబంధాల విభాగం వార్షిక నివేదికను వీసీ తాటికొండ రమేష్ శుక్రవారం విడుదల చేశారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న అయిలయ్య వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ హనుమంతు, డాక్టర్ ఆదిరెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సరళాదేవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

సంఘం సభ్యులకు న్యాయం చేయాలి

ఖిలా వరంగల్: విజయ సాయి పరపతి సంఘంతోపాటు 28మంది నుంచి వ్యక్తిగత రుణాలు తీసుకుని పరారైన వ్యక్తుల నుంచి తిరిగి డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలని బాధితులు బోరిగం నర్సింగం, కొత్త కిరణ్, తంగెళ్ల పద్మ డిమాండ్ చేశారు. ఈమేరకు వరంగల్ ఏకశిలనగర్‌లో సంఘ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. వరంగల్ 39వ డివిజన్ ఏకశిలనగర్‌కు చెందిన గాదె లక్ష్మణ్ అనే వ్యక్తి ఐదేళ్ల క్రితం విజయసాయి సంఘంతోపాటు 28మంది వద్ద సుమారు రూ.2కోట్ల వరకు అప్పులు చేసి రాత్రికి రాత్రే పరారయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. అతడి ఆచూకీ లభించక ఆందోళన చెందుతున్నట్లు చెప్పారు. ఈమేరకు పరారైన వ్యక్తి, అతడికి సహకరించిన మరో వ్యక్తిపై ఇటీవల పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్‌కు ఫిర్యాదు చేశామని వివరించారు. సమావేశంలో బాధితులు కొప్పుల ఈశ్వర్, హరి, కుళ్ల కట్టమల్లయ్య, గాదె మధుసుదన్, గాదె ఎల్లయ్య, పాలకుర్తి వేణు, కర్ణాకర్, సంపత్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు సహకరించాలి

కరీమాబాద్: వరంగల్ ఉర్సు రంగలీల మైదానంలో నిర్వహించనున్న దసరా వేడుకలను విజయవంతం చేసేందుకు సహకరించాలని దసరా ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. ఈమేరకు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నాగపురి సంజయ్‌బాబు, మేడిది మధుసూదన్, మండ వెంకన్న, నరేందర్, కోటేశ్వర్, రంజిత్ పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి



కాజీపేట: స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధిస్తారని, ఈక్రమంలో ఉచిత కుట్టుశిక్షణతో ఆర్థికంగా ఎదగాలని బిషప్ జాన్ మార్కుండేయ అన్నారు. కాజీపేట 63వ డివిజన్ అంబేడ్కర్ నగర్ కాలనీలో ఆల్ఫా ఒమేగా హాండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణను పూర్తి చేసుకున్న మహిళలకు శుక్రవారం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోజ్‌మేరీ, నిఖిల్ జాన్, భాను, షరీఫ్ ఉన్నీసా రోషినితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

కేసీఆర్‌ను గద్దె దింపడమే లక్ష్యం

హన్మకొండ: కేసీఆర్‌ను గద్దె దింపడమే బీసీల లక్ష్యం కావాలని బీసీ ఐక్య సంఘర్షణ సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఏదునూరి రాజమొగిలి పిలుపునిచ్చారు. హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లో బీసీ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ కుటుంబ పాలనకు చమరగీతం పాడాలని సూచించారు. సమావేశంలో బీసీ సంఘాల నాయకులు చిలువేరు రాంచందర్, పిట్టల శ్రీను, రాచకొండ ప్రవీణ్, కాల్వ కార్తీక్ యాదవ్, అనిల్ ముదిరాజ్, నాగవెల్లి సురేష్ పాల్గొన్నారు.

సీపీ రంగనాథ్‌ను కలిసిన చాంబర్ ప్రతినిధులు

వరంగల్: బదిలీపై వెళ్తున్న వరంగల్ పోలీసు కమిషనర్ ఏవీ.రంగనాథ్‌ను వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధులు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా సీపీకి ఆత్మీయ వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో చాంబర్ ప్రధాన కార్యదర్శి మడూరి వేదప్రకాష్, కోశాధికారి అల్లె సంపత్, అడ్తి సెక్షన్ అధ్యక్షుడు ఎన్‌రెడ్డి లింగారెడ్డి, చాంబర్ సలహాదారు వెల్డి చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

హన్మకొండ: భారత్ – చైనా మిత్ర మండలి జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇల్లందుల శోభన్‌బాబు పిలుపునిచ్చారు. హైదరాబాద్ ఖైరతాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్‌లో ఈనెల 14, 15 తేదీల్లో మహాసభలు జరుగుతాయని ఆయన ఒక ప్రకటనలో వివరించారు.

నైపుణ్యాలు పెంపొందించుకోవాలి



హసన్‌పర్తి: మారుతున్న కాలనుగుణంగా విద్యార్థినులు తమ నైపుణ్యాలు పెంపొందించుకోవాలని కళాశాల సెక్రటరీ శ్రీనివాస్ అన్నారు. భీమారంలోని మాతృశ్రీ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు కాలంతో పోటీ పడాలని, సమయాన్ని వృథా చేయవద్దని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సత్యం, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

కాశిబుగ్గ: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయమే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు కలిసి కట్టుగా పనిచేయాలని కేంద్ర సహకార ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ సహాయ మంత్రి బీఎల్ వర్మ కోరారు. ఓ సిటీ ప్రదీప్‌రావు క్యాంపు కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు ఆధ్వర్యంలో పలువురు నాయకులు శుక్రవారం బీజేపీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, కసుకుంట్ల రంజిత్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఓటును సద్వినియోగం చేసుకోవాలి

కేయూ క్యాంపస్: తెలంగాణ రాష్ట్రంలో ఫార్మసీ కౌన్సిల్‌కు ఎన్నికలు జరగబోతున్నాయని, ఈక్రమంలో ఓటర్లుగా ఉన్న ఫార్మసిస్టులందరు విధిగా తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ మాజీ ఉపాధ్యక్షుడు ఉప్పు భాస్కర్ రావు సూచించారు. కాకతీయ యూనివర్సిటీలో ఫార్మసీ కళాశాలలో ఎన్నికల ప్యానల్ పోస్టర్‌ను శుక్రవారం విడుదల చేశారు. కార్యక్రమంలో ఫార్మసీ కౌన్సిల్ బాధ్యులు సంజయ్‌రెడ్డి, కేయూ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.ప్రసాద్, ప్రొఫెసర్ గాదె సమ్మయ్య, ప్రొఫెసర్ నర్సింహరెడ్డి, ప్రొఫెసర్ అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

మోడెం శ్రీధర్ మృతి పార్టీకి తీరని లోటు

కాజీపేట రూరల్: కాజీపేట 48వ డివిజన్ దర్గా ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మోడెం శ్రీధర్ గౌడ్ మృతి పార్టీకి తీరని లోటని హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఈమేరకు బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, దర్గా పీఠాధిపతి ఖుస్రూపాషా, భక్తియార్ బియాబాని, డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, మట్టాడ కుమార్, తదితరులు ఉన్నారు.

బీజేవైఎం జిల్లా అధ్యక్షుడికి సన్మానం

హసన్‌పర్తి: భారతీయ జనతా యువ మోర్చా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు తీగల భరత్‌గౌడ్‌ను సన్మానించారు. హైదరాబాద్ నాంపెల్లిలోని పార్టీ కార్యాలయంలో గురువారం రాత్రి జరిగిన యువమోర్చా సమావేశంలో ఎంపీ సూర్యతేజ, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ అభినందించారు.

సీబీసీ అధ్యక్షుడికి పరామర్శ

కాశిబుగ్గ: అనారోగ్యంతో బాధపడుతున్న క్రిస్టియన్ కాలనీ సెంటినరీ బాప్టిస్ట్ చర్చి (సీబీసీ) అధ్యక్షుడు కొల్లూరి రాజ్‌కుమార్‌ను కాంగ్రెస్ నాయకురాలు కొండా సురేఖ శుక్రవారం పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు మీసాల ప్రకాశ్, నల్గొండ రమేష్, కత్తెరశాల వేణుగోపాల్, సందెల లాజర్, పోలుపాక ఏసు, ఐత సురేష్, అరవింద్, జంగం ప్రభాకర్, వినోత్, సాజిత్, వసీం పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న యువకుడి మృతి

మడికొండ: చికిత్స పొందుతున్న యువకుడు మృతి చెందిన సంఘటన బోడగుట్ట ప్రాంతంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మడికొండ పోలీసు స్టేషన్ పరిధిలోని బోడగుట్ట ప్రాంతంలో దేవి నవరాత్రోత్సవాలకు ఏర్పాట్లు చేస్తుండగా సింగారపు పలనీ కుమార్ (17) శుక్రవారం ఉదయం విద్యుదాఘాతానికి గురయ్యాడు. వెంటనే ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ పలనీకుమార్ మధ్యాహ్నం మృతి చెందినట్లు మడికొండ ఎస్సై రాజబాబు తెలిపారు. మృతుడి తండ్రి సింగారపు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

వ్యవసాయ కళాశాలలో షీ టీంపై అవగాహన



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు, తదితరులు

వరంగల్: ఆరెపల్లి సమీపంలోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ వ్యవసాయ కళాశాలలో ఉమెన్ ప్రొటెక్షన్ సెల్, పోలీసు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో షీటీమ్స్‌పై శుక్రవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షీటీమ్స్ ఇన్‌చార్జ్ ఎస్సై విద్యాసాగర్ మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు, మోసాలపై అవగాహన కల్పిస్తూ వాటి నుంచి తమను తాము ఎలా రక్షించుకోవాలో వివరించారు. కళాశాల డీన్ డాక్టర్ సీమ, అసోసియేట్ డీన్ డాక్టర్ బలరాం, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ చైర్‌పర్సన అసిస్టెంట్ ప్రొఫెసర్ మానసరెడ్డి పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE AT HANUMAKONDA

O.S.No. 227 of 2023

Between :

Vadnala Sai Prasanna Kumar Rep by his GPA holder Vadnala Srinivas ... Plaintiff

And

M/s Popular Industries, Rep. By Proprietor Mr. Mohammad Jafar Khan & Another ... Defendants

To,

D-1) M/s Popular Industries, Rep.By Proprietor Mr. Mohammad Jafar Khan, S/o. Mohammad Rasheed Khan, Age: 39 Years, Occu: Business, R/o. 17-7-163, Kurumawada Kareemabad, Warangal city and District.

NOTICE

Please take notice that the above named plaintiff filed the above suit against you and another and the said suit was posted for your appearance on **30-10-2023**, as such your appear on personally or through your advocate on the above said date at 10:30 AM at the above said Hon'ble court, failing which the matter will be decided on merits.

//BY ORDER OF THE COURT//

Sd/- R. VENKAT NARAYANA

Advocate

H.No. 2-11-88, Tawakkal Floor Mill, Saraswathi Nagar, Gopalapuram, Hanumakonda. Cell: 9705293677